ప్రజాశక్తి
ఆదివారం 30 మార్చి 2025 5
అనంతపురం





సదస్సులో పాల్గొన్న ప్రముఖులు (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్)


అమెరికాకు బిజెపి లొంగుబాటు

◆ఆక్రమణవాదిగా ట్రంప్

◆సిపిఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.అరుణ్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అమెరికాకు బిజెపి ప్రభుత్వం పూర్తి స్థాయిలో లొంగుబాటు పద్ధతులను అనుసరిస్తోందని సిపిఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.అరుణ్‌కుమార్ విమర్శించారు. 'ట్రంప్ విధానాలు- భారతదేశంపై ప్రభావం' అన్న అంశంపై సిపిఎం అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం జెడ్పీ కార్యాలయంలో శనివారం సాయంత్రం సదస్సు జరిగింది. జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య వక్తగా ఆర్.అరుణ్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. ట్రంప్ రెండవసారి గెలుపొందాక పూర్తిస్థాయి విస్తరణవాదాన్ని అనుసరిస్తున్నారని పేర్కొన్నారు. పనమా, గ్రీన్‌ల్యాండ్ పనామా దేశాలను ఆక్రమించే పద్ధతులను ట్రంప్ అనుసరిస్తున్నారని తెలిపారు. ఇదే క్రమంలో చైనా, ఇండియా, మెక్సికో, కెనాడా దేశాలపై ఆంక్షలను విధించేందుకు సిద్ధమైందన్నారు. 'ఇండియా టారీఫ్ కింగ్' పేరుతో భారతదేశంపైనా ఒత్తిడి పెంచుతోందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తలొగ్గుతోందన్నారు. గుగూల్ ట్యాక్స్ ఆరు శాతం ఉపసంహరించుకునేందుకు సిద్ధమైందన్నారు. అదే విధంగా మోటర్ సైకిల్, విస్కీలపైనా పన్ను తగ్గింపులు చేయనుందన్నారు. ఇక వ్యవసాయంపైనా మినహాయింపులిచ్చేందుకు సిద్ధమైందని వివరించారు. అక్రమ వలసలను అరికట్టే పేరుతో భారత విద్యార్థులకు బేడీలు వేసి యుద్ధ విమానాల్లో అవమానపరిచే విధంగా వెనక్కు పంపుతున్నా భారత ప్రభుత్వం మౌనం వహించడం అన్యాయమన్నారు. కెనాడా, గ్రీన్‌ల్యాండ్, మెక్సికో దేశాలు అమెరికాను ఎదుర్కొనేందుకు సిద్ధపడుతుంటే భారత దేశం మాత్రం పూర్తి స్థాయిలో లొంగుబాటును ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఈ విధానలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, సావిత్రి, రామిరెడ్డి, ఎస్.నాగేంద్రకుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌వి.నాయుడు, నాగమణి, పరమేష్, ముత్తుజా, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ఎం.బాషా, సామాజిక వేత్త బోసు, సిఐటియు నాయకులు ఎజి.రాజమోహన్, గోపాల్, ఐద్వా నాయకులు చంద్రిక, అశ్వని తదితరులు పాల్గొన్నారు.



పండుగపూట ధరలమ(వ)ంట



ఉగాది.. రంజాన్ పండుగలు ఒక రోజు వ్యవధిలో ఈ ఏడాది వచ్చాయి. హిందూవులు, ముస్లిములు చేసుకునే ముఖ్య పండుగలు ఇవి. పండుగ సమయం కావడంతో ప్రతి ఒక్కరూ పిండివంటలను చేసుకుని కుటుంబంతో సంతోషంగా గడపాలనుకుంటారు. పెరిగిన నిత్యావసర ధరలతో పండుగ పూట సామాన్యుడి ఇంట్లో ధరల మంట మండుతోంది. ధరాభారాలతో పోటీ పడలేక ఉన్నవాటితోనే సర్దుకుని పండుగలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

◆ ఆకాశాన్ని తాకుతున్న నిత్యావసర ధరలు

◆ భయపడుతున్న సామాన్యులు

◆ పండుగ పూటా పిండివంటలు చేసుకోలేని పరిస్థితి

ప్రజాశక్తి-హిందూపురం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉగాది పండుగను ఎంతో వైభవంగా చేసుకుంటారు. ఉగాది పచ్చడితో పండుగను ప్రారంభించుకొని పిండి వంటలు ప్రత్యేకంగా చేసుకుంటారు. ఇక రంజాన్ పండుగకు ముస్లిం సోదరులు మాంసంతో పాటు షీర్ కుర్మా (పాయసం) చేసుకుంటారు. ధరలు పెరగడంతో పండుగ అంటేనే సామాన్యుడు భయపడుతున్నాడు. హిందూపురం పట్టణంలో కిలో సెనగ బ్యాళ్లు రూ.130 నుంచి 160, బెల్లం రూ 80, మైదా రూ.45, 100 గ్రాముల నెయ్యి పాకెట్ రూ.80, చక్కెర కిలో రూ.45 పలుకుతున్నాయి. నలుగురు కుటుంబ సభ్యులున్న ఇంట్లో పిండి వంటలు చేసుకునేందుకు కనీసం రూ.500 వెచ్చించాల్సి వస్తుంది. మరోవైపు మటన్ కిలో రూ. 800 నుంచి రూ.900 వరకు పలుకుతుంది. చికెన్ కూడా కిలో రూ.150 నుంచి రూ.200 వరకు ఉంది. ఈ ధరలను చూసిన సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. ఇంత ధరలు పెట్టి పిండివంటలు చేసుకోలేక పండుగ పూట కూడా సాధారణ భోజనంతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది.

కాగుతున్న వంట నూనెలు

వంట నూనెలు సలసలా కాగుతున్నాయి. లీటరు పాకెట్ పై రూ.20 నుంచి 30 వరకు ఒక్కసారిగా ధరలు పెరిగాయి. సన్ ఫ్లవర్ నూనె 15 లీటర్ల డబ్బా ఖరీదు గత వారం వరకు రూ.1750 ఉండగా తాజాగా అది రూ.2 వేలకు పైగా చేరింది. లీటరు పాకెట్ ధర రూ. 110 నుంచి రూ.140 పెరిగింది. ఒక లీటరుకు సుమారు 30 రూపాయలకు పైగా ధరలు పెరిగాయి. 15 లీటర్ల పామాయిల్ నూనె డబ్బా ధర వారం క్రితం వరకు రూ.1530 ఉండగా ఇప్పుడు రూ.1750 దాటింది. లీటర్ పామాయిల్ ధర రూ.95 ఉండగా తాజాగా రూ. 130 కి చేరింది. పూజలకు వినియోగించి వివిధ రకాల నూనెల ధరలు సైతం అమాంతంగా పెంచేశారు. గత వారం లీటరు పూజకు వినియోగించే నూనె రూ.90 ఉండగా ప్రస్తుతం రూ.125 నుంచి రూ.140కి చేరింది.

చౌక దుకాణాల్లో ఇవ్వని కందిపప్పు జాడ

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రభుత్వ చౌక దుకాణాల్లో కందిపప్పు జాడ కనిపించడం లేదు. ప్రతి నెలా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ బియ్యంతో పాటు కంది పప్పు, పంచదార పంపిణీ చేయాల్సి ఉంది. 3 నెలలుగా కందిపప్పు కేటాయించడం లేదు. ఒక్కో కార్డు కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. ఈ లెక్కన ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న చౌక దుకాణాలకు సుమారు 1200 మెట్రిక్ టన్నుల కందిపప్పు అవసరం ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా చౌక దుకాణాల నుంచి పూర్తిస్థాయిలో కందిపప్పు సరఫరా జరగడం లేదు. జనవరి నెలలో తూతూ కొన్ని రేషన్ దుకాణాలకు సరఫరా చేశారు. మార్చి నెలలో అయితే కందిపప్పు కేటాయింపులు చేయలేదు.

ధరలను నియంత్రించాలి

పెరిగిన ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గతంలో టిడిపి ప్రభుత్వం ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రంజాన్, ఇతర పండుగలతోఫా ఇచ్చేవారు. ఇప్పుడూ వాటిని ఇవ్వాలి. ప్రభుత్వం సహాయం చేయకపోవడం ఇటు ధరలు విపరీతంగా పెరగడంతో పండుగ పూట వస్తువులు ఉండాల్సిన పరిస్థితి ఉంది.

జ్యోతమ్మ,
సిపిఎం కాలనీ.

ఉన్నంతలో సర్దుకుంటున్నాం

పెరిగిన ధరలతో సామాన్యులు రంజాన్ పండుగను చేసుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. నిత్యావసరాలు, నూనెలు, కొత్త బట్టల ధరలన్నీ పెరిగాయి. పెరిగిన ధరలతో మధ్యతరగతి కుటుంబాల వారికి కష్టాలు తప్పడం లేదు. పెరిగిన ధరలతో ఏమీ కొనలేక ఉన్నంతలో సర్దుకుని పండుగను చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

షబానా బాను,
ధర్మపురం హిందూపురం.


వేడుకలా ఉగాది ఉత్సవాలు

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



ఉగాది ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా వేడుకలా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉగాది ఉత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం నాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఉగాది ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. వేద పండితుల ఆశీర్వాదం, పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం, ఉగాది పచ్చడి పంపిణీ, ఎద్దులబండి ఏర్పాటు, సాంస్కతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను అధికారులు వ్యక్తిగతంగా ఆహ్వానించాలన్నారు. ప్రోటోకాల్, బందోబస్తు, సెక్యూరిటీ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వారి సిబ్బంది పాల్గొనాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్‌ఒ ఎ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, డిఇఒ ప్రసాద్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఒ డా.ఈబి.దేవి, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఒ గురుస్వామి శెట్టి తదితరులు పాల్గొన్నారు.



టిడిపి ఆవిర్భావ వేడుక

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో టిడిపి శ్రేణులు టిడిపి జెండాలను ఎగురవేశారు. టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

అనంతపురంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న టిడిపి నాయకులు

తిరుపతి-కదిరిదేవరపల్లి రైలు రద్దు పొడిగింపు

రాయదుర్గం : తిరుపతి-కదిరిదేవరపల్లి మధ్య ప్రయాణించే ట్రైన్ నెంబర్ 57405/57406 రెండు నెలలపాటు పాక్షిక రద్దు గడువు పొడిగించినట్లు నైరుతి రైల్వే అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ బిఎల్ శివకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాక్షిక రద్దు గడువు జూన్ 1వతేదీ వరకూ పొడిగించినట్లు తెలిపారు. ఈ మార్పును ప్రయాణికులు గమనించాలని కోరారు.

జాతీయ అవార్డు అందుకున్న తాడిపత్రి కమిషనర్



అవార్డు అందుకుంటున్న కమిషనర్ శివరామకృష్ణ

ప్రజాశక్తి-తాడిపత్రి

తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ప్రఖ్యాత 100వ స్కోచ్ అవార్డుల వేడుకలో వెండి అవార్డును అందుకున్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో ప్రభుత్వ వ్యవస్థ, ప్రజాసేవల్లో చేసిన అసాధారణ కృషిని గుర్తించి ఆయనకు ఈ అవార్డును న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. సాలిడ్ వ్యర్థ సేకరణ, నాశన పద్ధతుల విభాగంలో ఈ అవార్డును కమిషనర్ తీసుకున్నారు. తాడిపత్రి మున్సిపాల్టీ స్థిరమైన వ్యర్థ నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ రంగంలో చేసిన సేవలకు ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శివ రామకృష్ణ మాట్లాడుతూ తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, తాడిపత్రి కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికుల కృషి, ప్రజల సహకారంతో అవార్డు దక్కిందన్నారు. తాడిపత్రిలో పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణ అభివృద్ధి వైపు నడిపించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతేడాది డిసెంబర్‌లో రాష్ట్ర స్థాయి ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డుల్లో స్వర్ణ పురస్కారం కూడా అందుకున్నట్లు చెప్పారు. ఈ అవార్డులు తాడిపత్రి మున్సిపాల్టీకి గొప్ప గౌరవాన్ని తెచ్చాయన్నారు.

తాడిపత్రిలో కక్షసాధింపు రాజకీయాలు

రక్షణ కల్పించాలని ఎస్పీని కోరిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రిలో కక్ష సాధింపు రాజకీయాలకు జెసి.ప్రభాకర్‌రెడ్డి పాల్పడుతున్నారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఇటీవల తాడిపత్రిలో వైసిపి నేతలపై జరుగుతున్న దాడులకు సంబంధించి అనంతపురం ఎస్పీ జగదీష్‌ను వైసిపి నేతల బృందం శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసింది. మాజీ డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, వైసిపి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, హజ్ కమిటీ మాజీ ఛైర్మన్ గౌసుల్ అజమ్, అనంతపురం మేయర్ మహమ్మద్ వాసీం తదితరులు ఎస్పీని కలిశారు. తాడిపత్రి వైసిపి నాయకుడు ఫయాజ్ బాషాపై మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇటీవల తాడిపత్రిలో ఫయాజ్ బాషా ఇంటి వద్ద జరిగిన ఘటనను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సిఎం అంజాద్ బాషా మాట్లాడుతూ తాడిపత్రిలో టీడీపీ నేత జేసీ.ప్రభాకర్ రెడ్డి దౌర్జన్యాలు తీవ్రం అయ్యాయని చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక తాడిపత్రిలో ఆటవిక రాజ్యం పాలనసాగుతోందన్నారు. వైసిపి నేతలు, కార్యకర్తలపై దాడులు పెరిగాయాన్నారు. అందులో భాగంగా వైసిపి కౌన్సిలర్ ఫయాజ్ బాషా ఇంటిపై దాడి జరిగిందన్నారు. ఆయన్ను తాడిపత్రికి రాకుండా అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో హింసా రాజకీయాలు పెరిగాయన్నారు. తాడిపత్రిలో ఇఫ్తార్ విందు ఇస్తానని ఫయాజ్ బాషా ప్రకటించిన తర్వాతనే జేసీ వర్గీయులు దాడి చేశారని చెప్పారు. తాడిపత్రిలో జరుగుతున్న దాడులపై పోలీసులు స్పందించాలని కోరారు. ఫయాజ్ బాషా మాట్లాడుతూ తనకు జెసి కుటుంబం నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరారు. వీటిపై ఎస్పీ జగదీష్ స్పందిస్తూ ఫయాజ్ బాషాకు భద్రత కల్పించి తాడిపత్రి పంపుతామని హామీ ఇచ్చారు.



ఎస్పీకి ఫిర్యాదు చేసి బయటకు వస్తున్న వైసిపి నాయకులు

బెడిసికొట్టిన 'అసమ్మతి' వ్యూహం..!

మేయర్ అవిశ్వాస లేఖాస్త్రానికి బ్రేక్.. అసమ్మతికి తాయిలాలు.. - అధికార పార్టీలో పట్టు సడలిందా.. బెట్టు వీడిందా..!

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గంలో ఇటీవల ప్రయోగించిన లేఖాస్త్రం ఇంకా అధికార, ప్రతిపక్ష పార్టీల్లో కలకలం రేపుతూనే ఉంది. పాలకవర్గంలో చీలిక తీసుకురావడం ద్వారా అసమ్మతికి ఊతమిచ్చిన అధికార పార్టీ తమ ట్రేడ్ మార్క్ రాజకీయంతో అసమ్మతి వర్గానికి షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వైసిపిలో ఏర్పడిన విభేదాలను తమకు అనుకూలంగా మలుచుకుని మేయర్ పీఠాన్ని తెలుగుదేశం కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ నేతలు ఊహాలోకంలో విహరించారు. తెర వెనుక జరిపిన మంత్రాంగంలో పార్టీ కండువా కప్పుకోవాలని ప్రతిపాదన చేయడంతో వైసిపి అసమ్మతి వెనక్కు తగ్గినట్లు తెలుస్తోంది. మేయర్ మార్పు వ్యవహారంలో టిడిపి అధిష్టానం ముందు అర్బన్ నేత మరొకరి ప్రమేయం లేకుండా కార్యం చక్క పెడతానని ఇచ్చిన మాట నెరవేర్చటంలో పట్టు సడలినట్లే తెలుస్తోంది. అనంత మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని టిడిపి అర్బన్ నేత అధినేతతో చెప్పిన సమయంలో 'నీకు ఆ సామర్థ్యం ఉందా..? చేతనవుతుందా..? అన్న ప్రశ్నలు లేవనెత్తినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదే సందేహాన్ని యువనేత లేవనెత్తుతూ మరొకరి సహాయం తీసుకుంటారా అని ప్రస్తావించగా తానే కార్య భారాన్ని తీసుకుంటానని అర్బన్‌నేత సెలవిచ్చినట్లు తెలుస్తోంది. అవిశ్వాస లేఖాస్త్రంతో ముందుకు వచ్చిన అసమ్మతి వర్గానికి ఆఖరి నిమిషంలో పార్టీ కండువా కప్పుకుని ముందుకు వస్తే వారికి అండగా ఉంటామని చర్చల సమయంలో అర్బన్ నేత ముఖ్య అనుచరుడు వారి వద్ద ప్రస్తావించారు. ఈ ప్రతిపాదనకు వైసిపి అసమ్మతి నేతలు చివరి నిమిషంలో ఒప్పుకోలేదు. దీంతో అధిష్టానం ముందు తన శక్తి యుక్తులు ప్రదర్శించాలన్న అర్బన్ నేత ఆశయానికి తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు అయింది. ఇదే అదనుగా పాలకవర్గం నేత అవకాశాన్ని అందిపుచ్చుకుని లేఖాస్త్రంపై సంతకాలు చేసిన వారికి తాయిలాలు పంచిపెట్టి వారిని బుజ్జగించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తన కార్యదక్షత చాటుకుని మేయర్ స్థానం కదలకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ వ్యవహారంతో అసమ్మతి బావుటా ఎగురవేసిన వారికి రెండు విధాలా లాభం చేకూరినట్లు అయ్యింది. కాగా మేయర్ మార్పునకు తెరవెనుక మంత్రాంగం నడిపిన అధికార పార్టీ ప్రయత్నాలు తాత్కాలికంగా బ్రేకులు పడినా ఉగాది పండుగ తరువాత మరింత క్రియాశీలకంగా మార్చేలా ప్రణాళికలు రచిస్తారనే భావన రాజకీయ వర్గాల్లో విన్పిస్తోంది. అసమ్మతి కార్పొరేటర్లను తమ వైపు తిప్పుకోవడానికి పెద్ద ఎత్తున కాసులు గుమ్మరిస్తారా.. లేక డబ్బుతో ముడిపడిన వ్యవహారం కావడంతో చేతులెత్తేస్తారా అన్న చర్చ కూడా నడుస్తోంది. ఇదే సమయంలో టిడిపితో జతకట్టేందుకు ఉత్సాహం చూపుతున్న కార్పొరేషన్ అసమ్మతి వర్గం పాలకవర్గం నేత అందివచ్చిన అవకాశాన్ని సరిగా సద్వినియోగం చేసుకోలేకపోయాడనే భావన ఉంది. సదరు నేత అసమ్మతి ఇప్పటితో ఆపేస్తారా లేక తనదైన శైలిలో తెరవెనుక మంత్రాంగం కొనసాగారా.? అనేది వేచి చూడాల్సి ఉంది. ఇప్పటి వరకు అసమ్మతి లేఖాస్త్రం విషయాన్ని గమనిస్తే అధికార పార్టీకి ఎదురు దెబ్బ తగిలినట్లు కాగా, వైసిపిలో చేలరేగిన అసమ్మతిని మచ్చిక చేసుకునే సువర్ణ అవకాశాన్ని పాలకవర్గా నేత సద్వినియోగం చేసుకున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రజలపై భారాలు మోపే జీవో198ను రద్దు చేయాలి

కమిషనర్‌కు పట్టణ పౌర సంఘాల ఐక్యవేదిక నేతల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రజలపై భారాలు మోపేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 198ను తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌరసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎస్.అబ్దుల్‌రసూల్, గౌరవాధ్యక్షులు ఎ.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎజి రాజమోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఐక్య వేదిక ఆధ్వర్యంలో అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్తి విలువ ఆధారంగా పన్ను వసూలు చేసే విధానం రద్దు చేయాలని తాము గత ప్రభుత్వంలో నుంచి పోరాడుతుంటే ఎన్నికలు రావడంతో భయపడి 15 శాతం మాత్రమే పన్నులు విధిస్తున్నట్లు అంగీకరించిందన్నారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు, నారా లోకేష్‌లు తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు. అయితే అధికారంలోకి వచ్చాక అతివేగంగా పన్నులు విధించడం అన్యాయంగా ఉందన్నారు. ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ రాయితీ ఇస్తున్నట్లు బురిడీ కొట్టించి ముక్కు పిండి పన్ను వసూలు చేసే కుట్రలు చేస్తోందన్నారు. ఆస్తి విలువ ఆధారిత పన్ను వసూలు చేయరాదని ఆందోళన చేస్తుంటే పట్టిచుకోకుండా పన్ను బకాయి వడ్డీ రాయితీలంటూ ప్రజలను మభ్యపెట్టడం దుర్మార్గంగా ఉందన్నారు. ద్వంద వైఖరి వీడి ఏప్రిల్ నుంచి ఆస్తి పన్ను పెంపుదల నిలిపి వేయాలన్నారు. ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ 100 శాతం రద్దు చేయాలని, పన్ను బకాయిలు చెల్లించడానికి మే నెలాఖరు వరకూ గడువు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంఘాల ఐక్య వేదిక ఉపాధ్యక్షులు ఎంఎన్‌టి.రాజు, కార్యదర్శులు శ్రీనివాసరావు, సోమర రాహుల్, తదితరులు పాల్గొన్నారు.




పత్రాలను చూపుతున్న పట్టణ పౌర సంఘాల ఐక్యవేదిక నేతలు

వచ్చే ఏడాది నుంచి అన్నదాత సుఖీభవ

విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

వచ్చే ఏడాది నుంచే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థికసాయం అందజేయనున్నట్లు విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై మంజూరైన వ్యవసాయ పనిముట్లను శనివారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకూ ఏడాదికి మూడు విడతల్లో రూ.20వేలు చొప్పున ఆర్థికసాయాన్ని వచ్చే ఏడాది నుంచి ప్రారంభించినందుకు ప్రారంభించే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. సాగు ఖర్చులు తగ్గించి పంట అధికోత్పత్తి ద్వారానే అది సాధ్యమవుతోందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ విధానం, యాంత్రీకరణ, సేంద్రీయ వ్యవసాయం పద్ధతులు అనుసరించడం ద్వారానే లాభాల బాట పట్టించవచ్చన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అగ్రతాంబులం వేస్తోందన్నారు. రైతు ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్‌లో ధర పతనమైనప్పుడు ప్రభుత్వమే కనీస మద్దతు ధరపై కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా తొలి విడతగా 126 మంది రైతులకు రూ.18.56 లక్షల విలువైన వ్యవసాయ పనిముట్లు అందించామన్నారు. అలాగే రైతు రథం కింద సబ్సిడీ ట్రాక్టర్లు అందచేయాలని అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. వచ్చే ఏడాది నుండి రైతు రథాలు కూడా అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు లక్ష్మానాయక్, టిడిపి మండల కన్వీనర్ హనుమంతు, వ్యవసాయ అధికారులు మహేంద్ర, నిర్మల్ కుమార్, విస్తరణాధికారులు వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



సబ్సిడీ పనిముట్లను అందజేస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం గతంలో వైసిపి మాదిరే స్మార్ట్ మీటర్లు బిగించడంతోపాటు విద్యుత్ ఛార్జీలను పెంచడం బాధాకరమన్నారు. వెంటనే స్మార్ట్ మీటర్ల బిగింపుతోపాటు ట్రూ అప్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను కలుపుకుని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్మోహన్‌రెడ్డి, ఉమాగౌడ్, నరసింహారెడ్డి, రామ్మోహన్, చంటి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

మున్సిపల్ కార్యాలయం ముందు చెత్త వేసి నిరసన


మున్సిపల్ కార్యాలయం ముందు చెత్త వేస్తున్న హర్షవర్ధన్

రాయదుర్గం : తన దుకాణం ముందు చెత్త తీసుకెళ్లనందుకు నిరసనగా పట్టణానికి చెందిన పోరాటాల హర్షవర్ధన్ శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు చెత్త వేసి నిరసన వ్యక్తం చేశాడు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడిగా ఉన్న పోరాటాల హర్షవర్ధన్‌కు మల్బ్యార్ రోడ్డు వద్ద ఓ దుకాణం ఉంది. ఈనేపథ్యంలో తన దుకాణం వద్ద ఏర్పడే చెత్తను తీసుకెళ్లనందుకు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సక్రమంగా రావడం లేదని కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు లేకపోవడంతో షాపు వద్ద ఏర్పడిన చెత్త ఒక సంచిలో నింపుకుని మున్సిపల్ కార్యాలయం గేటు వద్ద పారబోసి నిరసన తెలిపాడు. ఒక పార్టీ మండల అధ్యక్షుడుగా ఉన్న తనకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్యుల మాటేమిటని హర్ష నిలదీశాడు.

అర్బన్ టిడిపి కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో అనంతపురంలో అర్బన్ టిడిపి కార్యాలయ నిర్మాణానికి ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ శనివారం అట్టహాసంగా భూమిపూజ చేశారు. ముందుగా అర్బన్ పార్టీ జెండా ఆవిష్కరించారు. తర్వాత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి సీనియర్ కార్యకర్తలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ రోజే కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పార్టీ మరింత బలంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారాం, యువ నాయకుడు సుందర్, నాయకులు గంగారామ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న ఎంపి అంబికా, జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు

ప్రకాష్‌రెడ్డి..నోరు అదుపులో పెట్టుకో..

టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఆత్మకూరు




పరిటాల రవీంద్ర జీవించి ఉన్న కాలంలో ఆ కుటుంబం పేరు పలికేందుకే భయపడిన ప్రకాష్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పరిటాల రవీంద్ర ఉన్నంతకాలం ఎక్కడ దాక్కున్నావో ప్రజలకు తెలుసన్నారు. 2004కు ముందు మీరు, మీ తండ్రి అత్మారామిరెడ్డి పరిటాల రవీంద్ర చెప్పులు మోసింది వాస్తవం కాదా..? అని నిలదీశారు. ఇప్పుడు పరిటాల కుటుంబంపై ఏకవచనంతో వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికే ప్రజలు నీకు రాజకీయ సమాధి కట్టిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. రాజకీయ ఉనికి కోసం పచ్చని గ్రామల్లో చిచ్చులు పెడుతున్నారని ఆరోపించారు. బీసీ కులానికి చెందిన పోలీస్ అధికారిని ఇష్టానుసారంగా మాట్లాడితే బీసీలే నిన్ను జిల్లా నుంచి తరిమి కొడుతామని హెచ్చరించారు. పరిటాల కుటుంబ చేస్తున్న అభివృద్ధిని చూపి ఓర్వలేక అనవసర రాద్ధాం చేస్తున్న ప్రకాష్‌రెడ్డి.. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

పౌరులు హక్కులను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

సమాజంలోని ప్రతి పౌరుడు చట్టబద్ధంగా జీవించి తనకున్న హక్కులను వినియోగించుకోవాలని కోరారు. సర్పంచు మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో శనివారం వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, సంక్రమించాయన్నారు. ప్రతి పౌరుడు చట్టబద్ధంగా జీవించి తమ హక్కులను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అశ్వర్థ నారాయణ, వీఆర్వో సురేంద్ర, మెడికల్ ఆఫీసర్ మారుతి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ధనుంజయ, నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరమ్మ, పావని, అంగన్వాడీ సిబ్బంది, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు బండారు సురేష్‌బాబు, స్టోర్ డీలర్ సాకే నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.


పల్లకిలో ఊరేగుతున్న నరసింహ స్వామి

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

ఉరవకొండ : మండలంలోని పెన్న అహోబిలంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవాన్ని శనివారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవుదీర్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల వేడి..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



ఒకవైపు వాతావరణ వేడితోపాటు స్థానిక సంస్థల ఉప ఎన్నికల వేడి జిల్లా రాజకీయ వాతావరణాన్ని వేడి చేశాయి. ప్రధానంగా మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికలు వైసిపి, టిడిపిల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకునేలా చేసింది. అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో ఖాళీగా ఉన్న మండల పరిషత్‌ల అధ్యక్ష, ఉపాధ్యక్ష పోస్టులు భర్తీకి ఉప ఎన్నికలు జరిగాయి. అన్నింటిలోనూ వైసిపికి పూర్తి స్థాయి మెజార్టీ ఉండింది. దీంతో అనంతపురం జిల్లాలో ఎక్కడా పెద్దగా మార్పుల్లేకుండానే ఏకగ్రీవంగా ఆ ఎన్నికలు పూర్తయ్యాయి. అయితే రామగిరి, గాండ్లపెంట ఎన్నికలు మాత్రం పెద్ద ఎత్తున ఘర్షణ వాతావరణం నడుమ వాయిదాలు పడ్డాయి. ప్రధానంగా రామగిరి సాధారణ ఎన్నికలను తలపించే విధంగా టిడిపి, వైసిపిల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. రెండు పార్టీల నాయకులు ఇరు వైపులా యుద్ధానికి తలపడినట్టుగా తలపడ్డారు. ఈ నేపథ్యంలో 144 సెక్షన్ విధించి మరీ ఎన్నికలు నిర్వహించాలని అధికారులు చూశారు. అధికార పార్టీ ఒత్తిడి నేపథ్యంలో వైసిపి ఎన్నికలనే బహిష్కరించింది. దీంతో రామగిరి మండల పరిషత్ ఎన్నిక జరగలేదు. అదే పద్ధతిలో గాండ్లపెంట ఎన్నికలు జరగకుండా వాయిదా పడ్డాయి. ఇప్పుడు అక్కడ ఏమి చేస్తారన్న దానిపై చర్చ నడుస్తోంది. ఇంకో వైపు టిడిపి ఎమ్మెల్యే పరిటాల సునీత, వైసిపి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

అనంతపురం నగరపాలక సంస్థలో పాలకవర్గంలో అసంతృప్తులు మేయర్‌ను పదవి నుంచి దించే వరకు పావులు కదిలాయి. వైసిపిలోని కొంత మంది అధికార టిడిపితో కలసి ఈ పావులు కదిపే ప్రయత్నం చేశారు. సరైన సమయంలో వైసిపి ముఖ్య నాయకులు మేలుకుని సరిచేయడంతో వైసిపి పదవిని నిలబెట్టుకుంది. ఇక రాయదుర్గం పురపాలక సంఘంలో మాత్రం వైసిపిలోనే ఘర్షణ చోటు చేసుకుంది. ఇది ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఇక్కడ వైసిపి గ్రూపు రాజకీయాలతో రాయదుర్గం రాజకీయం వేడెక్కింది. ఇక తాడిపత్రిలో మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి మైనార్టీ నాయకుడు ఫయాజ్ బాషా, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి భవనాలకు సంబంధించి చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. దీనికి ప్రతిగా వైసిపి నాయకులు ఫయాజ్ బాషా కూడా ప్రభాకర్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఇదే సమయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తదితరులు కలసి శనివారం నాడు జిల్లా ఎస్పీకి ప్రభాకర్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు ఏ రకమైన చర్యలు తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.

జీవో 198ను రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి-గుంతకల్లు

ఆస్తి పన్ను పెంచుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 198ను రద్దు చేయడంతోపాటు బకాయిలపై వడ్డీ వందశాతం రద్దు చేయాలని సిపిఎం అనుబంధ పట్టణ పౌర సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నగినేని భవానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ పౌరుల సమాఖ్య కన్వీనర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు అప్పు అనుమతి పొందడం కోసం ఆస్తి పన్ను చట్ట సవరణ చేసిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ తమ సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించామన్నారు. అప్పట్లో తమ ఆందోళనకు టిడిపి కూడా మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ విధానాన్ని అమలు చేయడం సరైంది కాదన్నారు. జీవో నెంబర్ 198 ప్రకారం ఆస్తి పన్నులు ఏటా 15శాతం చొప్పున పెంచుతున్నారన్నారు. ఈ చట్టం వచ్చినప్పటి నుంచి ఆస్తి పన్ను 100 శాతం పెరిగిందన్నారు. కావున ఆస్తుల విలువ ఆధారిత పన్ను విధింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆస్తి పన్ను చెల్లించిన వారికి 50 శాతం వడ్డీని మినహాయింపు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 46ను విడుదల చేసిందని, అయితే జీవో విడుదలైన నాటికి కేవలం ఐదు రోజులు గడువు మాత్రమే ఉందన్నారు. కావున గడువు పెంచడంతోపాటు వందశాతం వడ్డీ రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ హక్కుల పోరాట సంఘం పట్టణ కన్వీనర్ జెన్నే మస్తాన్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు, కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు రామునాయక్, ఆవాజ్ కమిటీ పట్టణ కార్యదర్శి అబ్దుల్లా, ఐద్వా పట్టణ నాయకురాలు షకీరా, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న పట్టణ పౌరసమాఖ్య నాయకులు

'ఉపాధి'లో రూ.1.17 లక్షల అవినీతి

తేల్చిన తనిఖీ బృందం


ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో 2023-24 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో రూ.1.17లక్షల అవినీతి జరిగినట్లు అధికారులు తేల్చారు. ఆయా పనులపై శనివారం పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకూ ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బందం వివరాలను పంచాయతీల వారిగా వెల్లడించింది. ఇందులో పంచాయతీ రాజ్, సెర్ప్, హార్టీకల్చర్, అనిమల్ హస్బెండరీ, ఉపాధి హామీ, అటవీ శాఖ, హౌసింగ్, పింఛన్లు, అభయహస్తం, బీమా పంపిణీపై వివరించారు. ఈ నిధులు సక్రమంగా వినియోగించారా లేదా? అనే విషయంపై నిజాలను నిగ్గు తేల్చేందుకు మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో ఎస్ఆర్పీ, డీఆర్పీలు ఈ నెల 19 నుంచి 28 వరకూ సామాజిక తనిఖీలు చేశారు. మండలంలోని 24 పంచాయతీల్లో రూ.15.30 కోట్ల నిధులతో పనులు చేపట్టగా అందులో రూ.1.17లక్షలు అవినీతి జరిగినట్లు తనిఖీ బందం రికవరికి ఆదేశించింది. అదే విధంగా రూ.50వేలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాండ్లపాటి విశాలాక్షి, డ్వామా పీడీ సలీమ్‌బాషా, అడిషనల్ పీడీ సుధాకర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి పర్వేజ్, అంబుడ్స్‌మెన్ వెంకటశివారెడ్డి, ఎంపిడిఒ డి.ప్రభాకర్‌నాయక్, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇలు మల్లేష్‌నాయక్, మంజునాథ్, అశ్విని, ఎపిఒ మద్దిలేటి, ఇసిలు ఈశ్వర్‌రెడ్డి, చెన్నారెడ్డి, బిఎఫ్‌టి, ఎఫ్ఎలు పాల్గొన్నారు.


సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

టిడిపి కార్యకర్తకు ఆర్థికసాయం

బుక్కరాయసముద్రం : మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి శనివారం ఆర్థికసాయం అందజేశారు. అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్త చాకలి హరిని పరామర్శించి రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న రామలింగారెడ్డి


వైద్య శిబిరంలో చికిత్స చేస్తున్న వైద్యులు

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న ట్యాగ్ పాఠశాలలో కీర్తి మెడికల్ స్టోర్స్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెషర్, బాడీ వెయిట్, బాడీ మాస్ ఇండెక్స్, బాడీ ఫ్యాట్ కాంపోజిషన్, విసిరల్ ఫ్యాట్ కాంపొజిషన్, మెట్టబోలికి ఏజ్ బాడీ మజిల్ మాస్ వంటి పరీక్షలు చేసినట్లు బ్రాంచి మేనేజర్ మధుసూదన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తి మెడికల్స్ ద్వారా ప్రజలకు నాణ్యమైన మెడిసిన్ డిస్కౌంట్ రూపంలో అందిస్తున్నట్లు చెప్పారు. సంస్థ ప్రమోషన్‌లో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ అరుణ్ తో గురు, సిబ్బంది రాజు, నాగరాజు, శ్రీధర్, రాణి, రాజేశ్వరి, మైలారప్ప, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

1న రాతిదూలం పోటీలు

పుట్లూరు : మండల కేంద్రం సమీపంలోని సుంకులమ్మ ఆలయం వద్ద 1వతేదీన రాతిద్దుల పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి దాతలు పుట్లూరు పి.పుల్లారెడ్డి రూ.60వేలు, 2వ బహుమతి కోమటికుంట్ల చావ్వా కులశేఖర్(బాబు) రెడ్డి రూ.50వేలు, 3వ బహుమతి బి.పద్మనాభరెడ్డి, పి.పెదనాగిరెడ్డి రూ.40వేలు, 4వ బహుమతి పథకమూరి రవికుమార్ రూ.30వేలు, 5వ బహుమతి మానికింద వెంకటేష్ రూ.25వేలు, 6వ బహుమతి తక్కలపల్లి గోపాల్‌రెడ్డి రూ.20వేలు, 7వ బహుమతి జక్కల రామాంజనేయులు రూ.15వేలు, 8వ బహుమతి గోప్రాజుపల్లి వెంకటసుబ్బారెడ్డి రూ.12వేలు, 9వ బహుమతి వి.చంద్రమోహన్‌రెడ్డి రూ.11వేలు, 10వ బహుమతి నంబూరి ప్రసాద్‌నాయుడు రూ.10వేలు, 11వ బహుమతి కొత్త పెండేకల్లు చంద్రశేఖర్‌రెడ్డి రూ.6వేల బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

టిడిపి కార్యకర్త మృతికి నివాళి

బ్రహ్మసముద్రం : అనారోగ్యంతో మృతిచెందిన మండల కేంద్రానికి చెందిన టిడిపి కార్యకర్త నీరుగంటి గంగన్న (68) మృతికి టిడిపి నాయకులు పాలబండ్ల సురేంద్ర, నాగిరెడ్డిపల్లి సర్పంచు సందీప్‌కుమార్, గొంచిగారి శివారెడ్డి శనివారం నివాళులర్పించారు. ఇందులో భాగంగా మృతదేహానికి పూలమాల వేసి అంజళి ఘటించారు. తర్వాత కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బ్రహ్మసముద్రం హైస్కూల్ కమిటీ ఛైర్మన్ అల్లాబకాష్, బూత్ లెవెల్ ఏజెంట్ అనిల్ కుమార్, శివప్ప, దాసరి శ్రీను, నీరుగంటి పల్లక్కి, సంతోష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లలను ఉన్నత చదువులు చదివించండి

పెద్దవడుగూరు : పిల్లలు పెడదారి పట్టకుండా ఉన్నత చదువులు చదివించాలని తహశీల్దార్ ఉషారాణి సూచించారు. శనివారం మండలంలోని కిష్టిపాడు ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేయాలని స్థానికులు విన్నవించారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి యువకుడు కష్టపడి చదివాలన్నారు. అంతేగాకుండా తల్లిదండ్రులను బాధ్యత తీసుకోవాలన్నారు.

నేడు, రేపు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

గుత్తి : వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని ఎపిఎస్‌పిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభయ పిల్లై శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30, 31వ తేదీల్లో ఉగాది, రంజాన్ పండగల సందర్భంగా సెలవు దినాలు అయినప్పటికీ ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించడానికి విద్యుత్ వసూలు కేంద్రాలను తెరిచే ఉంటాయని చెప్పారు.

రాయదుర్గం : రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలం, నీటి, పన్ను బకాయిలు చెల్లించేందుకు ఈనెల 30, 31వతేదీల్లో మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌంటర్లు ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకూ పని చేస్తాయన్నారు. ఏకకాలంలో పన్ను బకాయిలు చెల్లించే వారికి వడ్డీలో 50శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పామిడి : ఈనెల 30, 31వతేదీల్లో కూడా వినియోగదారులకు విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని విద్యుత్ అధికారి మధుసూదన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగలతోపాటు సెలవు రోజులు అయినప్పటికీ బిల్లులు కట్టించుకునే కౌంటర్లు తెరిచే ఉంటాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జెడ్పీ ఉద్యోగికి సన్మానం


ఉద్యోగిని సన్మానిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్

అనంతపురం రూరల్ : జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో పర్యవేక్షక అధికారిణిగా పని చేస్తున్న ఉషాకుమారి ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా మొమెంటో అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఇన్‌ఛార్జి సిఇఒ రామచంద్రారెడ్డి , ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి వెంకట సుబ్బయ్య, కార్యాలయ పరిపాలనాధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంప్‌హౌస్ తనిఖీ

రాయదుర్గం : మండలంలోని 75 వీరాపురం గ్రామం వద్ద ఉన్న మున్సిపల్ తాగునీటి పథకం పంప్‌హౌస్‌ను రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ నరసింహులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంప్‌హౌస్ వద్ద ఉన్న స్టాండ్‌పై మోటార్ ఇంపెల్లర్స్ చెడిపోగా మరమ్మతుల నిమిత్తం బళ్లారికి పంపినట్లు తెలిపారు. రాతిబావి వంక సమీపంలో పైప్‌లైన్ లీకేజీ ఉండగా వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. పట్టణంలో ఎత్తైన ప్రదేశంలో నివసించే ప్రజలు, సక్రమంగా తాగునీరు సరఫరా కాని ప్రాంతాలకు చెందిన ప్రజలు నీటి ఎద్దడిపై తమ దృష్టికి తీసుకొస్తే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

గాయపడిన ఆశావర్కర్‌కు ఆర్థికసాయం

శింగనమల : మండల గోవిందరాయునిపేట గ్రామ సమీపంలో నెలరోజుల క్రితం ద్విచక్ర వాహనం నుంచి కింద పడి గాయపడిన శింగనమల ఆశావర్కర్‌కు తరిమెల పిహెచ్‌సి తరపున రూ.80వేలు ఆర్థికసాయం అందజేశారు. తరిమెల పిహెచ్‌సి డాక్టర్ శంకర్‌నాయక్ డాక్టర్ శంకర్‌నాయక్, సిహెచ్‌ఒ దివ్య, శైలజ, తిరుపాలమ్మ, శింగనమల బెస్త సంఘం తరపున రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు


ఆశావర్కర్‌ను పరామర్శిస్తున్న వైద్యసిబ్బంది

నేడు భైరవ స్వామి ఉత్సవాలు

పుట్లూరు : ఉగాది పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని మడుగుపల్లి గ్రామంలో భైరవస్వామి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 8ఏళ్ల నుంచి భైరవ ఉత్సవాలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చొరవతో ఎస్ఐ వెంకట నరసింహ, తహశీల్దార్ శేషారెడ్డి సహాయ, సహకారాలతో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు మండలంలోని ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు భారీ ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకోవాలని కోరారు.

పాలిసెట్-2025 శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

రాయదుర్గం : పాలిసెట్-2025 పరీక్షలు రాసే విద్యార్థులు ఉచితంగా ఇవ్వనున్న శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వి.నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలోని డిప్లొమా కోర్సుల్లో అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు వచ్చేనెల 30న నిర్వహించనున్న పాలిసెట్ పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుందన్నారు. ఈ పరీక్షలో అర్హత సాధించేందుకు ఏప్రిల్ 1 నుంచి రాయదుర్గంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు సెల్.. 85004 19914, 99662 76871, 98490 17637 నెంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

శ్మశాన వాటికకు దారి కల్పించాలని వినతి

పెద్దపప్పూరు : మండల కేంద్రంలోని ఎస్‌సి శ్మశాన వాటికకు దారి కల్పించాలని జై భీమ్‌రావు భారత్ పార్టీ నాయకులు నాగరాజు కోరారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని రామకోటి నుంచి ఎస్‌సి కాలనీకి గతంలో కాటిబాట ఉండేదన్నారు. అయితే ఆ బాట కూడా కరువైందన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి శ్మశానికి దారి కల్పించాలని కోరారు.

'సాయి విజ్ఞాన్'లో పండుగ సంబరాలు


వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

అనంతపురం : నగరంలోని 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో ఉగాది, రంజాన్ పంగులను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, ప్రిన్సిపాల్ జి.లావణ్యారామ్ పండుగల విశిష్టతలను వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బృందం షడ్రుచుల ఉగాది పచ్చడిని చేసి పంచిపెట్టారు. తర్వాత సంప్రదాయ దుస్తులు ధరించి జ్యోతిషశాస్త్రం ప్రాముఖ్యతను తెలుసుకున్నారు.అలాగే ముస్లింలు జరుపుకునే పవిత్రమైన పండుగ రంజాన్ దినోత్సవ ప్రతిష్టతను వివరించారు.

ఉగాది పురస్కారం అందుకున్న విజయ సాయికుమార్

అనంతపురం : హైదరబాద్‌కు చెందిన మయూర ఆర్ట్స్ అకాడమీ వారు అనంతపురానికి చెందని సాయిట్రస్టు అధ్యక్షులు విజయ సాయికుమార్‌కు ఉగాది పురస్కారాన్ని అందజేశారు. మయూర ఆర్ట్స్ గత 35ఏళ్లుగా సామాజిక, కళ, సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈనేపథ్యంలో ఉగాది పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహినంచిన కార్యక్రమంలో జబర్దస్త్ ఫేం కెవ్వు కార్తీక్, బుల్లితెర నటులు గురు ఆదిత్యనాథరెడ్డి, ప్రత్యూష శిల్ప, తదితరులు సాయికుమార్‌కు పురస్కారాన్ని అందజేశారు.



పురస్కారం అందుకుంటున్న సాయికుమార్

క్లాప్‌మిత్రలకు దుస్తులు, వంట సరుకులు పంపిణీ

బ్రహ్మసముద్రం : టిడిపి ఆవిర్భావ దినోత్సవం, ఉగాది పండుగను పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని సంతే కొండాపురం గ్రామ పంచాయతీలో పని చేస్తున్న క్లాప్‌మిత్రలకు దుస్తులు, వంట సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మల్లెల వనితా మల్లికార్జున, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మామిడి తోటకు నిప్పు

కళ్యాణదుర్గం రూరల్ : కంబదూరు మండలం గూల్యం గ్రామానికి చెందిన రైతు వెంకటేశులుకు చెందిన మామిడి తోటకు శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. దీంతో దాదాపు 20 ఎకరాల పొలంలో నాటిన మామిడి చెట్లు దగ్ధమయ్యాయి. వీటితోఆపటు డ్రిప్పు వైర్లు, స్టార్టర్ పెట్ట కాలిపోయినట్లు బాధిత రైతు వాపోయాడు. ఇందులో 40 చింత చెట్లు కూడా కాలిపోయాయి. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

పందుల చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

బెలుగుప్ప : జనవరి 5వతేదీన రాత్రి జరిగిన పందుల చోరీ కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు..ఈనెల 28న గుండ్లపల్లి క్రాస్‌లో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా పందులు చోరీ చేసింది తామే అని రాయదుర్గం టౌన్‌కు చెందిన ఎరికల నాగరాజు అలియాస్ గబ్బర్‌సింగ్, కళ్యాణదుర్గం టౌన్ చెందిన ఎరికల బాలరాజు అలియాస్ ముత్యాలప్ప ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రూ.30వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బడుగుల పార్టీ టిడిపి



రాయదుర్గంలో ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, తెలుగు వారి ఆత్మగౌరవం నిలబెట్టేందుకు పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం టిడిపి కార్యాలయం వద్ద జెండాను ఎగురవేశారు. తర్వాత ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీతారామాంజనేయ సత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 43 సంవత్సరాల క్రితం ఎన్టీఆర్ టిడిపి స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశంతోపాటు విదేశాల్లో నిలబెట్టారన్నారు. ముఖ్యంగా కూడు, గూడు, గుడ్డ నినాదంతో ప్రజలకు కనీస అవసరాలు తీర్చారన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, రైతులకు 50 రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్తు, మహిళలకు సమాన ఆస్తి హక్కు, కరణం, రెడ్డి వ్యవస్థలను రద్దు మొదలైన అనేక సాహసోపేతమైన నిర్ణయాలు ఎన్టీఆర్ తీసుకున్నారన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతున్నామన్నారు. అనంతరం సీనియర్ కార్యకర్తలు, నాయకులను మొమెంటో, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగరాజు, హనుమంతు, లాలప్ప, బలరామిరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశులు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, చేనేత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ టంకసాల హనుమంతు, సంపత్ కుమారి, కాలవ సన్నన్న, పోట్ల రవి, మహబూబ్‌బాషా, వెంకటేశులు, ఉస్మాన్, నయీమ్ ఖాన్, మోహన్‌రెడ్డి, ధనార్జన, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం రూరల్ : టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ క్యాంపు కార్యాలయం, టిడిపి జిల్లా కార్యాలయం, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు. ఎంపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో నగర సమీపంలోని రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్‌లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోనంకి గంగారం, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌గౌడ్, భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప, మారుతీనాయుడు, కదిరప్ప, వడ్డే వెంకటరాముడు, పోతలయ్య, తిమ్మరాజు, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరులో..

అనంతపురం : ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు ఆధ్వర్యంలో బెంగళూరులోని బిటిఎఫ్ కార్యాలయంలో టిడిపి వ్యవస్థాపక దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కోసం పంచిపెట్టారు. అనంతరం నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుత్తి : మండల వ్యాప్తంగా టిడిపి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి గుత్తి పామిడి మండలాల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ పూలమాలలేసి నివాళులర్పించారు. టిడిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు. అలాగే పట్టణంలోని పలు వార్డుల్లో టిడిపి పట్టణ కన్వీనర్ ఎంకె.చౌదరి జెండాను ఆవిష్కరించారు. మండలంలోని బేతాపల్లి గ్రామంలో మండల కన్వీనర్ బద్దివలి, ఎంపిటీసీ ఎం. ధనుంజయ టిడిపి జెండాను ఎగరవేశారు. బసినేపల్లిలో మాజీ ఎంపిటిసి ఎ.పులికొండ, 22వ వార్డులో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు, టిడిపి నాయకుడు చికెన్ శీనా, 23వ వార్డులో టిడిపి నాయకులు బోయ వేణుగోపాల్, పిల్లేల్లి సుధాకర్, టి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అలాగే పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టౌన్ బ్యాంకు అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్, మాజీ ఎంపిపి వీరేష్, నాయకులు

ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టిడిపి నాయకులు



బుక్కరాయసముద్రం టిడిపి నాయకులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శ్రీకాంత్ చౌదరి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పుట్లూరు : మండలంలోని కడవకల్లు గ్రామంలో టిడిపి నాయకులు గోవర్ధనరాజు ఆధ్వర్యంలో శనివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాయినేని ప్రసాద్, పాలేగారు మల్లికార్జున, జగదీష్‌నాయుడు వెంకటరాముడు, రంగస్వామి, రవి, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట : మండల పరిధిలోని భైరవాణితిప్ప ప్రాజెక్ట్ (బిటిపి)లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మూర్తి, మండల కన్వీనర్ గిరిమల్లప్ప, సదాశివ, ఎస్సీ సెల్ చిన్ని కిష్టప్ప, రవి, జయరామిరెడ్డి, వెంకటేష్, తదితరులు, నాయకులు పాల్గొన్నారు.

శింగనమల : మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ జెండాను ఎగురవేయడంతోపాటు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు దేగల లలితమ్మ, టిడిపి అధికార ప్రతినిధి కృష్ణమూర్తి, నాయకులు దండు విజయ్‌కుమార్, దేగల శ్రీనివాసులు, కొయగూర పెద్దన్న, బాలిరెడ్డి మల్లికార్జున, ఎర్రిస్వామి, ఓబుళపతి, లక్ష్మయ్య, వడ్డే రామాంజనేయులు, టి.రామ్మూర్తి, డి.ఓబుళపతి, డి.శివయ్య, రామాంజనేయులు, బెస్త రంగయ్య, శ్రీనివాస్ ఆచారి, బ్రహ్మయ్య చారి, పకీరప్ప, చాకలి బాలన్న, బెస్త సూర్యనారాయణ, రంగనాయకులు, ఓబులేసు, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి మండల కన్వీనర్ రుద్రమనాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాంద్ర విక్రమ్ రవికుమార్‌రెడ్డి, చాంద్‌బాషా, ఆదినారాయణ, నీలకంఠ, నరసింహచౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, బద్దెల రాముడు, మహమ్మద్, గోపీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : పెద్దవడుగూరులోని టిడిపి కార్యాలయంలో శనివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహినంచారు. ఇందులో భాగంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆవులాంపల్లి కేశవరెడ్డి, వెంకటరామిరెడ్డి, చిరంజీవులు, నాగేశ్వరరెడ్డి, దస్తగిరి, తిలక్‌రెడ్డి, ఎంపిటిసి చిన్నగోవిందు, రంగప్ప, బాషా, కూనా వెంకట్‌రెడ్డి, నాగరాజు, ఈశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని నీలారెడ్డిపల్లిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఎగురవేశారు. తర్వాత సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసపుల శ్రీరామరెడ్డి, జొన్నా రామయ్య, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఉరవకొండ : పట్టణంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని కవిత హోటల్ సమీపంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని టి సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, నాయకులు రాధాకృష్ణ, బి.మల్లికార్జున, మాజీ జడ్పిటిసి నారాయణస్వామి, ఎర్రగుడి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో జిల్లా టిడిపి నాయకులు అలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో సత్యసాయి అనాథాశ్రమంలో నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఎర్రినాగప్ప నాయకులు బండ్లపల్లి కుల్లాయప్ప, పిఎల్ లక్ష్మీనారాయణ, చంద్రబాబు, విజయ్ భాస్కర్, నడిమింటి రాము, తలారి హరీష్, తలారి మహేష్, వడ్డే మహేష్, గణేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు ఆలం నాగార్జున నాయుడు, మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తలారి కుళ్లాయప్ప, నాయకులు చంద్రబాబు, లక్ష్మీనారాయణ, శివారెడ్డి, నాగేంద్ర, నాగభూషణ, వెంకట నారాయణమ్మ, సాంబశివారెడ్డి, చౌదరి, వెంకటనారాయణరెడ్డి, రామానాయుడు, నడిమింటి రాము, నాగార్జున, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్‌కుమార్ బాబు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆత్మకూరు : టిడిపి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడుపుటీ నారాయణస్వామి, మనోరంజని, అనుమప్ప చౌదరి, పలమల సూరి నారాయణ, శశాంక్‌బాబు, రవీంద్రారెడ్డి, వాల్మీకి కందల ఓబుళపతి, ఆనంద్, బొమ్మయ్య, అంకే ఆనంద్, కేశవ, హక్కులన్న, గాలి నరసింహుడు, తిప్పేస్వామి, మూడిళ్ల ఆజప్ప, ఎస్సీ మల్లన్న, పెద్దపోతన, పుట్టే నరసింహులు, సుధాకర్, చికెన్ వలిబాబా, గ్యాస్ శ్రీనివాసులు, మజ్జిగ అశోక, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : టిడిపి మండల ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ జెండాను ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తర్వాత కేక్ కోసి పంచిపెట్టారు. అనంతరం పామిడి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి నిత్యావసర సరుకులు, దుస్తులు, ఇతర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ తేజోష్ణ, పంచాయతీ సెక్రటరీ గోపాల్, నాయకులు కత్రిమల ప్రభాకర్‌చౌదరి, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, లంగాల గౌస్, రాజేష్‌నాయక్, బొమ్మా మోహన్, రమేష్ నాయక్, అనుంపల్లి శివ, సుంకప్ప, నల్లబోతుల శీన, శ్రీరాములు, కుమార్, మహమ్మద్ రఫీ, మీనుగ వెంకటేష్, మనవల ఆంజనేయులు, కొట్టం మాలిక్, తేల్ బాషా, వడ్డే సుదర్శన్, వడ్డే ఆనంద్, మండ్ల రాజు, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.



గుత్తిలో సీనియర్ టిడిపి నాయకులకు సన్మానం



నార్పలలో ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు



పామిడిలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు



ఉరవకొండలో ఎన్‌టిఆర్‌కు నివాళి